



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 16 జూన్ 2025 పేజీలు 8


## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఏడాది పాలన - సేవల్లో విశేష ముద్ర

- వికారాబాద్ ప్రజలకు కొత్త ఆశల వెలుగు
- పారదర్శక పాలనకు ప్రాధాన్యం... ప్రజల మద్దతుతో కలెక్టర్ విజయయాత్ర
- విద్యా రంగానికి కొత్త ఊపిరి... విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ
- ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలు - విద్యలో నాణ్యతకు కలెక్టర్ కృషి
- వైద్య రంగంపై అవగాహన, తనిఖీలతో మెరుగైన సేవల దిశగా కలెక్టర్
- అంగన్వాడీల బలోపేతం - స్త్రీ - శిశు సంక్షేమానికి ఆప్త దృష్టి
- ప్రజల దరఖాస్తులకు తక్షణ పరిష్కారం
- కలెక్టర్‌పై ప్రశంసల వెల్లువ



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



పిఎచ్‌సిలో వైద్య చేసుకుంటున్న స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జూన్15):** వికారాబాద్ జిల్లా ప్రజలకు సమర్థవంతమైన సేవలందిస్తూ, పారదర్శక పాలనను అమలు చేస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో స్పష్టమైన మార్పును తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో తనదైన శైలిలో ఒక ఏడాది కాలం పాలన విజయవంతంగా పూర్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారం ప్రతి రంగాన్ని సమర్థవంతంగా నడిపించగలిగిన కలెక్టర్‌గా ఆయనకు ప్రజల మన్ననలు లభిస్తున్నాయి. పేద ప్రజల విధ్యా, వైద్యం, సంక్షేమం, జిల్లా అభివృద్ధి, పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే...

మిగతా 3లో

### త్వరలో పట్టణంలో

## ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

ఎమ్మెల్యే కసిరెడ్డికి కాంగ్రెస్ నాయకులు అభినందనలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 15 ): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం ఆమనగల్లు మున్సిపాలిటిలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు రూ. 13,00,000/- (పదమూడు ) లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ. 26 లక్షల వ్యయంతో రెండు ఓపెన్ జిమ్ లను ఆమనగల్లు పట్టణంలో రెండు మూడు రోజుల్లో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. పట్టణ ప్రజలకు యువతీ యువకులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఔత్సాహికులకు తీరిక సమయంలో ఈ ఓపెన్ జిమ్ లు ఆరోగ్యపరంగా ఎంతగానో ఉపయోగపడతాయి.. దినదిన అభివృద్ధి చెందుతున్న ఆమనగల్ పట్టణంలో ప్రజలకు మంచి వ్యాయామంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉట్టిపడేలా కల్వకుర్తి ఎమ్మెల్యే చొరవ తీసుకోవడం పట్ల పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నారు.

## సీఎంతో అబ్దుల్ భారీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 15):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, జల్ పల్లి మున్సిపాలిటీలో గల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసిన రంగారెడ్డి జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ బారి.

## స్వీట్ కాన్ సాగు భలే బాగు...

- పెద్దేముల్ మండలంలో పెరుగుతున్న స్వీట్ కాన్ సాగు
- 15 రోజుల క్రితం ధర రూ.1800, నేడు 1400లకు క్వింటాళ్లు
- మార్కెట్ లేక హైద్రాబాద్‌కు తరలింపు



విక్రయాలకు హైద్రాబాద్‌కు తీసికెళుతున్న మొక్క జోన్న కంకిల్లు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( **జూన్ 15**)ః పెద్దేముల్ మండలంలో (స్వీట్‌కాన్) మొక్క జోన్న సాగు పెరుగనుంది. స్వీట్‌కాన్ పంట సాగుకు అనువైన నేలలు ఉండటం ... తక్కువ సమయంలో పంట చేతికి రావడం ... తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రావడంతో రైతులు స్వీట్‌కాన్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది 1800 నుండి రూ.2000వేలు పలుకగా, ఈ ఏడాది మే నెలల్లో రూ.1800 నుండి రూ.2000వేల ధర క్వింటాళ్లుకు పలికింది. ప్రస్తుతం గత వారం రోజుల నుండి రూ.1400 నుండి రూ.1500లకు క్వింటాళ్లు పలుకుతుందని మండలంలోని బుద్దారం, పెద్దేముల్, హన్మాపూర్, ఇందూరు, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్, పెద్దేముల్‌తండా, గిర్మాపూర్, హన్మాపూర్, గోట్లపల్లి, జనగాం, మారేపల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
సోమవారం
16 జూన్ 2025

## నేడు రైతు నేస్తం కార్యక్రమం




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతువేదికలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వేమడ్డి తెలిపారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ల ప్రారంభోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో క్లుప్తంగా చూడడం జరుగుతుందని తెలిపారు మండలంలో ఉన్న రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## యాదవ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



**కొత్తపల్లి: (మేజర్ న్యూస్) :** యాదవ హక్కుల పోరాట సమితి కొత్తపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. నూతన మండల కమిటీ అధ్యక్షులుగా ఆంజనేయులు ను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఆల్ ఇండియా యాదవ కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుర్రం హనుమంతు మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు యాదవ కురుమ ఓటు బ్యాంకు ని వాడుకొని, గెలుపొందిన తరువాత వదిలేస్తున్నారని, మండిపడ్డారు. గెలుపొందిన తర్వాత పట్టించుకునే నాధుడే లేడని, ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు బీసీలను కలుపుకొని, అందరం ఏకమై స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని, అన్నారు. బీసీలు ఎవరైనా ఇండిపెండెంట్ ఎవరైనా సరే పోటీ చేస్తే వారిని కలుపుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా కమిటీ నారాయణపేట జిల్లాలో ప్రతి గ్రామానికి వస్తుందని, ఈనెల చివరి వారంలో కోస్గి లో యాదవ కురుమ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు యాదవ కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అల్లి రాజు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, అమృత్ యాదవ్, మోహన్ యాదవ్, భగవంతు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్ మాట్లాడుతూ...ప్రజా జీవితంలో క్షేత్రస్థాయి నుంచి నిబద్ధతతో అడుగులు వేస్తూ కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఎదిగారని కొనియాడారు.భారత ప్రధాని నరేంద్ర మోది నిర్దేశించిన లక్ష్యాలు అందుకునేందుకు బొగ్గు గనుల శాఖ ఎంతో కీలకమని ఆ శాఖకు ఎంతో వన్నె తెచ్చి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు.మన రాష్ట్రంలో వెనుకబడిన బిజెపి పార్టీని 8 ఎమ్మెల్యే స్థానాలను 8 ఎంపీ స్థానాలను మూడు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గెలుచుకున్నామని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని రోజురోజుకు దిగజారే రాజకీయం చేస్తుందని బిజెపి నాయకులు దృష్టిలో ఉంచుకొని రాబోయే స్థానిక సంస్థల గత ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో ఊరూరా బిజెపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్, బిజెపి కృష్ణ మండల మాజీ అధ్యక్షులు జగ్గలి హుస్సేనప్ప, జి.శ్రీనివాస్, మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మక్తల్ బిజెపి నాయకులు కురువ లింగం, విద్యాసాగర్, శివరామ్,మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, మహేష్ సాగర్, పీకే.నరసింహ, రాజాగౌడ్, సురేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నీ కైవసం చేసుకోవాలి

### బిబిజెపి నాయకులు నందు నామాజి,రఘురామయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో నారాయణపేట మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేసి కైవసం చేసుకోవాలని అందుకోసం బిజెపి నూతన కార్యవర్గం పటిష్టం గా పని చేయాలని బిజెప్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ పిలుపు నిచ్చారు.ఆదివారం భారతీయ జనతా పార్టీ నారాయణపేట పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ పట్టణ కమిటీని 11 గురు సభ్యులు , 40మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ గారి సమక్షంలో ప్రకటించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలక వర్గం వైఫల్యాలను,రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు.పట్టణాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి ప్రజలకు చేరువ కావాలని కోరారు. పట్టణ బిజెపి కార్యవర్గం నారాయణపేట పట్టణ బిజెపి కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులుగా వడ్డె దత్తు, నక్క సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పరిగి శ్రీనివాసరెడ్డి, సిద్ధి విశాలాక్షి వెంకట్ రాములు, హనుమంతరావు చామకూర, చలపతి యాదవ్ లను, కార్యదర్శులుగా బాబు మేస్త్రి, జయశ్రీ విజయ నవలె, మొగులప్ప యాదవ్, కే రాఘవేంద్ర పళ్ళ, కోశాధికారిగా కల్పన రఘురామయ్య గౌడ్ లను ప్రకటించారు. ముఖ్య కమిటీ సభ్యులుగా ఉమాకాంత్, మాలే మల్లేష్, పోలమోల్ల అంజి, నీలి రవి, కురువ శీను, భీమ్ రాజ్, ఉషన్న యాదవ్,అన్వేష్, ఆకుల సత్యనారాయణ, సతీష్ సింగర్ బేస్,రాట్నం శీను, చంద్రశేఖర్ పళ్ళ తదితరు లను ఎన్నుకోన్నారు.

## కెవిపిఎస్ శిక్షణా తరగతులు విజయవంతం



**పాలమూరు మేజర్ న్యూస్:** కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు నిన్న ఈరోజు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగినాయి. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు వ్యవహరించారు. ఈరోజు శిక్షణ తరగతుల్లో భాగంగా సామాజిక న్యాయం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పైన క్లాసును, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి రాధాకృష్ణ బోధించారు. సామాజిక న్యాయం పేరుతో బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ, దళితులకు కొన్ని పదవులు ఇచ్చి సామాజిక న్యాయం లో ముందున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ గత అనేక సంవత్సరం నుంచి, భారతదేశంలో ఎస్సీ ఎస్టీ బీసీల సామాజిక అంశాల పైన కమ్యూనిస్టు పార్టీలు నిక్కచ్చిగా పనిచేస్తున్నాయని అన్నారు. మిగతా పార్టీలన్నీ సామాజిక న్యాయం పేరుతో దళితులను బలహీన వర్గాలను మోసం చేస్తున్నాయని అన్నారు. సంఘం కర్తవ్యాల గురించి - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య వివరించారు. విద్యాహక్కు చట్ట ప్రకారం, ప్రైవేట్ స్కూల్లో ఎస్సీ ఎస్టీలకు 25 శాతం సీట్లు కేటాయించాలని, అదేవిధంగా ప్రైవేటు స్కూల్స్ కాలేజీలలో అడ్మిషన్ పేరు రద్దు చేయాలని, అధికంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని ఈనెల 20,21 తేదీలలో మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్న ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీలకు అందరికీ ఇండ్లు ఇవ్వాలని, ఈనెల 30 తారీఖు నాడు మండల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందిర ఇండ్లలో నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకుండా రాజకీయ నాయకులు నిరుపేదలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ క్లాసు నిర్వహణలో, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆది విష్ణు, బాలరాజు, వెంకట్ రాములు, జిల్లా నాయకులు, మనోహర్, మొగులయ్య, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

## భవనం పైనుండి దూకి వివాహిత ఆత్మహత్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** భవనం పైనుండి దూకి వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు జడ్చర్ల మున్సిపల్ 4వ వార్డు పరిధి (నేతాజీ చౌక్ సమీపంలో)ని ఓ భవంతిలో అనూష అనే మహిళ కుటుంబంతో గత కొన్నేళ్లుగా అద్దెకు ఉంటుంది. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తుందని, ఆమెకు భర్త, ముగ్గురు మగ పిల్లలు ఉన్నారని, 13ఏళ్ల క్రితం మహబూబ్నగర్ లోని ప్రేమ్ నగర్ కు చెందిన వ్యక్తితో వివాహం అయ్యిందని, అతను కారు డ్రైవర్ అని, గత కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య సఖ్యత లోపించి తరచూ గొడవపడే వారిని సమాచారం. ఇదే విషయమై పోలీసులను వివరణ కోరగా పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

## 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న దోస్తులు




**మద్దూర్: (మేజర్ న్యూస్) :** ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు మద్దూర్ లో 2009-2010 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూర్ లో చదివిన పదవ తరగతి విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తాము చదివిన పాఠశాలల్లో ఈ కార్యక్రమంలో నిర్వహించడంతో పూర్వ విద్యార్థుల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదితరు ప్రాంతాల్లో స్థిరపడిన 60 మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. దాదాపుగా 15 సంవత్సరాలు విడిపోయి..మళ్లీ తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడంతో స్నేహితులు, ఉపాధ్యాయులు పరస్పరము పలకరింపుతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సెల్ఫీ ఫోటోలు వారి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా సంతోషంగా గడిపారు. అనంతరము విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వేణుగోపాల్ బాలాజీ భాను ప్రకాష్ లాజర్ లింగప్ప దానప్ప లను పూలమాలలు వేసి శాలువాలతో పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రిటైర్డ్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు, మాట్లాడుతూ,ఆ రోజుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో అన్నింటికన్నా స్నేహం వెలకట్టలేమని పేర్కొన్నారు పూర్వ విద్యార్థులు ఇలాంటి వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగారెడ్డి మైపాల్ గణేష్ గంగప్ప మౌలాలి గోవిందు పండరి అశోకు అనిల్ శ్వేత మమత కవిత అపర్ణ సల్మా బేగం నవిత జ్యోతి జగదీశ్వరి ఉమాదేవి పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరిని కలిసిన జడ్చర్ల నాయకులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని జడ్చర్లకు చెందిన పలువురు నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ జడ్చర్ల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది బాలకృష్ణ, జడ్చర్ల మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పోల రవి, బండమీది భరత్ ఉన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలి గా తెలుగు రాధా ఏకగ్రీవ ఎన్నిక.

### ...మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వెల్లడి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మేట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ అధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ముదిరాజ్ మహిళా సంఘం సమావేశం జరిగినది. ఇట్టి సమావేశం లో తెలుగు రాధను జిల్లా ముదిరాజ్ మహాసభ మహిళా విభాగానికి మహిళా అధ్యక్షురాలిగా తెలుగు రాధను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నలు జిల్లా అధ్యక్షులు మేట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు గా ఎన్నికైన తెలుగు రాధ మాట్లాడుతూ తన పై నమ్మకము తో తనకు ఇచ్చిన ఈ భాద్యతను అంకిత భావం తో సంఘము పటిష్టంగా ఏర్పడేలా కృషి చేస్తానని అన్నారు. జిల్లా లోని ముదిరాజ్ మహిళల సాధికారత కు కృషి చేస్తానని అన్ని రంగాల్లో ముదిరాజ్ మహిళలు ముందుండే ల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం తో తనకు ఈ భాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు మేట్టుకాడి ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ఏర్పడిన. హడాక్ కమిట్టీ ని ఒక నెలలో పూర్తి స్థాయిలో కమిటి వేస్తానానని తెలుపారు.

# స్వీట్ కాన్ సాగు భలే బాగు...



**మొదటి పేజి తరువాయి :**

పంటకు నేలలు అనుకూలం ఉన్నా... పంట సాగు పెరుగుతున్న మార్కెట్ అందుబాటుల్లో లేక కర్షకులు పంటను విక్రయాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు.స్వీట్కాన్ మొక్క జోన్నతో పాటు సాగుచేసిన పశువుల మేతకు కూడ భలే డిమాండ్ పలుకుతుందని రైతులు అంటున్నారు. పశవులు ఉన్న రైతులు రెండు నెలల ముందే డబ్బులు చెల్లించి పశవుల మేతను తరలిస్తున్నారు. మరి కొంత మంది తాండూరు, వికారాబాద్, జహిరాబాద్ పట్టణాలల్లో జరుగు వారాంతపు పశువుల సంతకు తీసుకెల్లి విక్రయాలు చేయడం జరుగుతుందని చెబుతున్నా రు. ప్రస్తుతం పంట చేతికి వచ్చిన పెద్దేముల్, బుద్దారం, గోపాల్పూర్, గిర్మాపూర్, హన్మాపూర్ గ్రామాల రైతులు చిన్న చిన్న వ్యానుల ద్వార హైద్రాబాద్లోని బోయిన్పల్లి మార్కెట్కు తరలించి విక్రయాలు చేయవలసి వస్తుందని రైతులు అంటున్నారు.

గత రెండు , మూడు ఏళ్ల నుండి మంచి లాభాలు రావడంతో రైతులు స్వీట్కాన్ పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. కనీసం పంటను విక్రయించడానికి మార్కెట్ లేక పోయిన కనీసం విత్తనాలు అందుబాటుల్లో లేక వికారాబాద్, జహీరాబాద్ వెళ్లి విక్రయాలు చేస్తున్నమని రైతులు అంటున్నారు.పోలంలో విత్తనాలు వితిన్న నాటి నుండి పంట చేతికి వచ్చె వరకు నాలుగు సార్లు స్ప్రే – మందులు పిచికారి, రెండు సార్లు డీఏపీ, పోటాష్, మూడు సార్లు కలుపుతీయడం జరుగుతుందని రైతులు అంటున్నారు. కొంత మంది పెట్టుబడి పెట్టలేక రైతులు అప్పు సప్పు చేసి పంటను సాగుచేయడం జరుగుతుందని అంటున్నారు.

**పెరిగిన సాగు ...**

పెద్దేముల్ మండలంలో సుమారు 200లకు పైగా ఎకరాలల్లో ( స్వీట్ కాన్) మొక్క జోన్న పంటను రైతులు సాగుచేస్తున్నారు. కూలీల ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు పెరగటంతో పాటు ఇతర ఖర్చులు పెరగడంతో ఎకరాకు సుమారు రూ.20 వేల పెద్దేముల్ మండలంలో సాగవుతున్న ( స్వీట్కాన్) మొక్క జోన్న పంట సాగు నుండి రూ.25వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు. మండలంలోని బుద్దారం, పెద్దేముల్ గ్రామాలల్లో సుమారు 40 ఎకరాలకు పైగ సాగవుతుందని రైతులు అంటున్నారు.

**మార్కెట్ లేక ...**

తాండూరు, వికారాబాద్, మర్పల్లి, సధాశివపూట ప్రాంతాలల్లో మార్కెట్ లేక ఈ ప్రాంత రైతులు హైద్రాబాద్లోని బోయిన్పల్లి మార్కెట్కు తరలిస్తుంటారు. అక్కడ కూడ పంట ఒకే సారి రావడంతో కోన్ని సమయాలల్లో ధర దక్కడం లేదని, పంట తక్కువ సమయంలో అనుకున్న ధర దక్కుతుందని రైతులు అంటున్నారు.స్వీట్ కాన్ పంట 90 రోజుల్లో చేతికి రావడంతో రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. ఆ పంట సాగు అయిన వెంటనే మళ్లీ కూరగాయలు, లేద ఇతర పంటలు సాగుచేస్తున్నారు.

**రూ.2500ల ధర ఉండాలి ...**

రోజు రోజుకు కూలీల ధరలతో పాటు ఎరువుల ధరలు పెరగటంతో (స్వీట్ కాన్) మొక్కజోన్న క్వింటాళ్లు కు కనీసం రూ.2500 ధర పలికితే చేసిన కష్టం పోను లాభం బాగుటుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ప్రతి ఏటా ఈ పంటకు మూడు నెలల పాటు ధర బాగుటుంది. వర్షాకాలంలో భాగ డిమాండ్ పలుకుతుందని వ్యాపారస్థులు చెబుతున్నారు.

# జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఏడాది పాలన - సేవల్లో విశేష ముద్ర



రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**మొదటి పేజి తరువాయి :**

ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్ధవంతమైన పాలనను వికారాబాద్ జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా లో అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ... లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విధ్యా, వైద్య వ్యవస్థల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ...**

జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ... విద్యా లయాల్లో వసతులు పరిశీలిస్తున్నా రు. ఈ సందర్భ ంగా విద్యార్థులకు లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ...**

జిల్లాలోని 954 ప్రభుత్వ అన్ని పాఠశాలల్లో మరియు ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ, వాష్ రూమ్స్, త్రాగు నీరు, మౌలిక సదుపాయాలు కలిపించారు. మూవీ క్లబ్ ద్వారా విద్యార్థులకు ప్రేరణ కలిగించే ఇంగ్లీష్ చిత్రాలను చూపిస్తూ వారి ఇంగ్లిష్ బాషా నైపుణ్యాన్ని పెంచడమే కాకుండా, వారి లక్ష్యాలు చేరుకునే విధంగా ప్రతి మండలం లో ఉన్న రెసిడెన్సియల్ స్కూల్ కు ప్రొజెక్టర్, స్క్రీన్స్, సౌండ్ సిస్టమ్స్, ల్యాప్ టాప్స్ అందజేశారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహలలో కలరింగ్, ఫాన్స్, లైట్స్, మైనర్ రిపేర్స్ చేపిస్తూ, వంట సమాగ్రీ అందజేశా రు. మెనూ ప్రకారం భోజన వసతి కలిపించారు.

**ప్రభుత్వ వైద్య సేవలపై ఆరా...**

జిల్లాకేంద్రం లోని జిల్లా కేంద్ర దవాఖాన, ఏరియా దవాఖాన, అన్ని మండలాల్లోని పీహెచ్సీలు, సీహెచ్సీలు క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణ, లోపల పారిశుధ్య చర్యలు, మందులు, వ్యాక్సిన్ల నిల్వలు, ఓపీ, ఇన్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు తెలుసుకొని, వైద్యం అందిస్తున్న తీరు, మందుల పంపిణీపై ఆరా తీస్తున్నారు.

**ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి... పరిష్కారానికి ఆదేశిస్తూ..**

ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి నిర్వహణతో పాటు, ప్రతి దినము కార్యాలయ పని దినాల్లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు మరికొన్ని తక్షణమే స్వయంగా పరిష్కరిస్తున్నారు.

**ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలను విజయవంతముగా నిర్వహిస్తూ...**

ప్రజాపాలన – ప్రజావిజయోత్సవాల ఘనంగా చేపట్టారు. భూ భారతి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై అన్ని మండల కేంద్రాల్లో విజయవంతంగా అవగాహన సదస్సుల నిర్వహింపజేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా క్యాంటీన్లు ప్రారంభం.. విజయవంతంగా నిర్వహణ..సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించారు.

**ముందస్తు ప్రణాళికతో... ఇబ్బందులు దూరం...**

జిల్లాలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేయించారు. ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికార యంత్రాంగంతో పనులు చేపట్టారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో నిత్యం పనులు చేయిస్తూ.. ఆకస్మిక తనిఖీలో పరిశీలిస్తున్నారు.

**మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యం**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని మహిళా సంఘాలకు 35 ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు, విజయవంతంగా కొనుగోళ్లు పూర్తి చేసేలా ప్రణాళిక అమలు చేశారు. పలువురు క్యాంటీన్లు, ఇతర ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయించారు. తమకు మేలు చేకూరేలా చర్యలు తీసుకుంటున్న కలెక్టర్కు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞలు తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, కమిషన్ డబ్బులు ఇప్పించారు.

**మంత్రుల నుంచి ప్రశంసలు అందుకుంటూ...**

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కొడంగల్ శాసనసభ్యులు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్,తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, పరిగి శాసనసభ్యులు రామ్ మోహన్ రెడ్డిలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి ప్రశంసలు అందుకుంటూ వికారాబాద్ జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిసున్నారు.




మొక్కలు నాటుతున్న కలెక్టర్

### పోలీస్ అకాడమీ నుండి మన్నెగూడ వరకు

# జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 15)పోలీస్ అకాడమీ నుండి మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని. పోలీస్ అకాడమీ మన్నెగూడ నేషనల్ హైవే సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ఎస్ఎంపి మోడల్ స్కూల్ లో సాధన సమితి సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జాతీయ రహదారి విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయకపోవడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సామాజిక కార్యకర్త కే. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. జాతీయ రహదారి విస్తరణ పనులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు . రాష్ట్రంలో అన్ని రోడ్ల విస్తరణకు నోచుకొని బ్రహ్మాండంగా తయారవుతున్నాయని. కానీ నగరానికి కుతవేట్ దూరంలో ఉన్న ఎన్ హెచ్ 163 రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడం బాధాకరమని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన జరగడం శోచనీయమని . పనులను వేగంగా ముందుకు వెళ్లడానికి. నియోజకవర్గాల వారిగా చేవెళ్ల పరిగి వికారాబాద్ కోడంగల్ తాండూరు నియోజకవర్గాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ రోడ్డు నిర్మాణము సకాలంలో నిర్మించకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కుకు భంగం వాటిల్లుతుంది కాబట్టి సత్వరమే రోడ్డు విస్తరణ పనులు చేపట్టే వరకు ఈ ప్రాంతంలో దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ గౌడ్ ,సిపి రెడ్డి ,మనోహర్ , గోపీనాథ్ ,భీమ్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, జగన్మోహన్ మనోహర్ ప్రతాప్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి: షేర్ సింగ్ యోగి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 15):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీలో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కనీసం మౌలిక వసతుల లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు షేర్ సింగ్ యోగి, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం కాలనీ ప్రజలతో కలిసి రిలయన్స్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ యోగి మాట్లాడుతూ. గతంలో రిలయన్స్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం కాలనీ వాసులు చందాలు వేసుకొని అక్కడ డ్రైనేజీ సమస్యను పరిష్కరించుకున్నామన్నారు. కానీ కాలనీలో రహదారులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కాలనీలో మంచినీటి సమస్య, విద్యుత్ స్తంభాలు లేక అనేక అవస్థలు పడుతున్నామని కనీసం రహదారులైన నిర్మించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో తరచూ వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇక వర్షాలు పడితే ఇక్కడ రోడ్లు చిత్తడిగా మారుతున్నాయని, రిలయన్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీలో సిసి రోడ్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ నేత, కాలనీవాసులు రవీందర్, ఎం ప్రభాకర్, అనిల్, బల్వంత్ కుమార్, బీరధర్, రాజ్ కుమార్, జాదవ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

**మాజీ ఉపసర్పంచ్ పల్స వెంకటేష్ గౌడ్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 15): క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ ఉపసర్పంచ్ పల్స వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని బైరాగిగూడలో ఆదివారం వాలీబాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత చెడు అలవాట్లను బానిసలు కాకుండా సమయం చిక్కినప్పుడు క్రీ డలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడాకారులకు వెంకటేష్ గౌడ్, నాగార్జున గౌడ్(శ్రీని గ్రూప్స్) నెట్, వాలీబాల్ అందించారు. కార్యక్రమంలో పి.రమేష్, బాబు, జి.బాబు, ఇమ్రాన్, పి.కృష్ణ, పి.శివ, నర్సింగ్, వై.జంగయ్య, భగవంత్, సాయి, ప్రవీణ్, చరణ్, సోను, బెనర్జీ, కిరణ్, అనిల్, శ్రీకాంత్, సతీష్, వై.సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా దాన్ గట్ల అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 15) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సామాజిక కార్యకర్త ధాన్ గట్ల అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆయన స్నేహితులు ఘనంగా నిర్వహించారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:15): మండల కేంద్రము లో నీ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మ దిన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిపారు. చలి వెంద్రం పల్లి రాజు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు చేసిన శేవలను కొనియాడారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి కేకును కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. చౌదరి గూడెం మాజీ ఉప సర్పంచ్ కలిల్ హమ్మద్. బేక్కం గిరిధర్ గోపాల్. మండల కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఇలి టం ఎల్లేశ్వర్. అమృతం దామోదర్. నీలయ్య. నాగేందర్ నాయక్. చంద్రకాంత్. యాదగిరి. తాజో దిన్. బింలా నాయక్. లక్ష్మి కాంత రెడ్డి శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్ ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 14) : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన ఆరిఫ్ కుమార్తె చిన్నారి సమ్రీన్ గుండె సంబధిత వ్యాధితో బాధ పడుతుంది. చిన్నారి ఆపరేషన్ కు రూ. 20 లక్షలు ఖర్చు అవుతుందనీ వైద్యులు తెలిపారు. బీదవాడైన తండ్రి చిన్నారిని కాపాడుకోవడం కోసం తన ప్రయత్నం కొనసాగిస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి ఆపరేషన్ నిమిత్తం ఆదివారం పట్టణంలో రూ. 10, వేల ఆర్థిక సాయం అంద చేసి బాధిత కుటుంబానికి చేయూత నదించారు. ఈ కార్యక్రమంలో జావీద్, బాబా, శివాజీ తదితరులు ఉన్నారు.

## అనునిత్యం ప్రజా సేవలో : మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 15):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అనునిత్యం ప్రజా సేవకు అందుబాటులో ఉంటానని మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ, 20వ వార్డు అంగన్వాడి స్కూల్ సమీపంలో గత వారం రోజులుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతూ, కనీసం ఇంట్లో నుండి బయటికి అడుగుపెట్టలేని పరిస్థితి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై అక్కడి ప్రజల మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేయగా, స్పందించిన మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి,ఆదివారం గల్ఫర్ మిషిన్ ఏర్పాటు చేసి మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన లక్ష్మీనారాయణకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని, అందుకు ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ కుమార్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా

# అండగా ఉంటూ ముందుకు సాగుతోంది



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- క్రీడలను ప్రతిఒక్కరు ప్రోత్సహించాలి.
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 15):** క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉన్నదని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని విలియమూన్ స్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం నాడు జరిగిన ప్రీమియర్ లీగ్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఫైనల్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గల టోర్నమెంట్స్‌ను రియలెస్టేట్ వ్యారీ ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయ మని ఆయన పేర్కొన్నారు. క్రీడాలకు మునుముందు కూడా తన సహాయసహకారాలు అందిస్తానని ఆయన వెల్లడించారు. ఇండియా టీమ్ మాజీ క్యాప్టెన్ మరియు పార్లమెంట్ మాజీ సభ్యుడైన అజారుద్దీన్ తాండూర్ కు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ క్యాప్టెన్ అజారుద్దీన్, రియలెస్టేట్ వ్యాపారి ముజీబ్ ఖాన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలైన డాక్టర్ సంపత్ కుమార్, బాల్ రెడ్డి,నర్సింహులు, ప్రభాకర్ గౌడ్,అబిబ్ లాలా,అబ్దుల్ రవూఫ్ తోపాటు పలువురూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యాచ్ లో విజేతగా నిలిచిన అల్ఫర్ ఖాన్,టీమ్ రన్నర్‌గా నిలిచిన జీఎంకే టీమ్ సభ్యులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం.

# దేశానికి మోదీ పరిపాలనే ధైర్యం

- ప్రజల అభివృద్ధే లక్ష్యం : ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ఘట్కేసర్ రూరల్,మేజర్ న్యూస్ (జూన్,15):** "దేశాభివృద్ధి పథంలో మోదీ ప్రభుత్వం ముందుండి నడుస్తోంది. గ్రామాల దాకా సంక్షేమ పథకాలు చేర్చడం ద్వారా సామాన్యుడి జీవితంలో వెలుగు నింపింది" అని మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఘట్కేసర్ మండల శాఖ అధ్యక్షులు బస్వరాజు ఆధ్వర్యంలో చౌదరిగూడ వద్ద ఆదివారం రోజు నిర్వహించిన సంకల్ప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "తాను ఎంపీపీగా ఉన్నప్పుడు కేంద్రం నుంచి వచ్చిన నిధులు నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమయ్యేవి. దాంతో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయి. అలాగే సుకన్య సమృద్ధి యోజన ద్వారా పేద కుటుంబాల బాలికలకు ఉచితంగా ఖాతాలు ప్రారంభించాము. ఆయుష్మాన్ భారత్, లేబర్ కార్డుల వంటి పథకాలు ప్రతి గ్రామానికీ చేరేలా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి అర్హులకు అందించాము," అని ఆయన గుర్తుచేశారు.

ప్రతి బీజేపీ కార్యకర్త కనీసం ఒక్క సంక్షేమ పథకాన్ని వివరిస్తూ, తన పరిధిలో అర్హులకు చేరేలా కృషి చేయాలని సూచించారు. "సేవా భావంతో ప్రజల్లోకి వెళ్లే కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమవుతారు" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో... రాష్ట్ర నాయకులు రామోజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి, బాలేష్, కార్యక్రమం ఇన్‌చార్జి గాలి సంపత్ యాదవ్, జిల్లా రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాష్ట్రవ్యాప్తంగా రైతు యూనిట్స్ ప్రారంభం

**మూడుచింతలపల్లిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సందేశం ప్రసారం:** ఏఎంసీ చైర్మన్ బి. నర్సిములు యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్,16): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతుల శక్తికే ప్రతీకగా వ్యవసాయ సంబంధ శిక్షణ కేంద్రాలుగా "రైతు యూనిట్స్" ను ప్రారంభిస్తున్నట్టు సీఎం అనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో సోమవారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులకు వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డా. పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ .. "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న రైతు యూనిట్స్ ద్వారా రైతులకు మౌలిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ సమాచారం కలిపి వ్యవసాయ రంగం మరింత ముందుకు సాగుతుంది," అని చెప్పారు.



## ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ

# అండగా వుంటుంది

- అనారోగ్యంతో బాదపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులకు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు దళపతిగౌడ్ ఆర్థిక సహాయం





**మాడ్గుల,మేజర్‌న్యూస్(జూన్15):** మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎనమల రంగయ్య, బావాజీ రాములు గతకొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ఆదివారం స్థానిక కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా దళపతిగౌడ్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎనమల రంగయ్యకు 10వేల రూపాయలు, బావాజీ రాములు కు 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దళపతిగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా వుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మాధవానంద సరస్వతి స్వామి చేతుల

# మీదుగా నోట్ బుక్స్ పంపిణీ

**రెండు వేల మంది విద్యార్థులకు మేలు కలిగే విధంగా కార్యక్రమం**



**కీసర,మేజర్ న్యూస్ (జూన్,15):** నాగారం మున్సిపల్‌లోని ప్రముఖ శ్రీ భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజున శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి చేతుల మీదుగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. పూజ్య స్వామిజీ ఆశీస్సులు అందిస్తూ విద్యార్థులకు నైతిక విలువలు, భక్తి, అభ్యాసం అనే ముగ్గురు స్నేహితుల గురించి స్ఫూర్తిదాయకంగా సూచనలు చేశారు. విద్యార్థులలో విద్యా ధ్యాస పెంపొందించేందుకు నోట్ బుక్స్ పంపిణీ మహత్తర కార్యక్రమమని స్వామీజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, వచ్చే సోమవారం ా జూన్ 23న ా కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలో గల హై స్కూల్, ప్రైమరీ స్కూల్ మరియు రాంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలలో నోట్ బుక్స్ పంపిణీ జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం సుమారు 2,000 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.

# ఇందిరానగర్ కాలనీ వాసులకి ఎల్లప్పుడూ అండగా ఉంటా

## మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 15)బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు ఇందిరానగర్ కాలనీలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్, కాలనీ వాసులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ తలారి చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ కాలనీవాసులు మాజీ డిప్యూటీ మేయర్ , మాజీ కార్పొరేటర్ శాలువాతో సన్మానించారు. అనంతరం కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు . కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న మాజీ డిప్యూటీ మేయర్ వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలోని సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తారని. ఎల్లప్పుడు కాలనీకి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రయత్నంలోనే మెడిసిన్ సీటు సాధించిన గిరిజన ఆణిముత్యం





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 15) మొదటి ప్రయత్నంలోనే మెడిసిన్ సీటు సాధించిన గిరిజన ఆణిముత్యం రీతు రమణి, తమలా తమ పిల్లలు ఉండకూడదని.. సమాజంలో ఉన్నతంగా రాణించాలని భావించిన ఆ తండ్రి తన కలలను నిజం చేయాలని తపనతో ఆశలన్నీ తన కూతురుపైనే పెట్టుకున్నాడు. ఆమనగల్లు మండలంలోని కొత్త కుంట తండాకు చెందిన చందు శోభా దంపతులు ఆమనగల్లు పట్టణంలో ఫోటో స్టూడియో నెలకొల్పుకొని జీవనం కొనసాగిస్తున్నాడు వీరికి ఇద్దరు సంతానం. కూతురు, కుమారుడు తమలాగా బీద జీవితాన్ని అనుభవించవద్దనే ఉద్దేశంతో వారికి మంచి విద్యను అందించాలని నిర్ణయించుకున్నారు . గతంలో కూతురు రీతు రమణి పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాలలో నర్సరీ నుండి 5వ తరగతి వరకు చదువుకుంది . అనంతరం మహేశ్వరం జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలలో 6వ, తరగతి నుండి10వ తరగతి వరకు విద్యను అభ్యసించి పై చదువుల కోసం హైదరాబాద్ బండ్లగూడ నాగోలు నారాయణ కాలేజీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతూ నీట్ పరీక్షలకు సిద్ధమయ్యింది. శనివారం వెలువడిన నీట్ ఫలితాలలో 423 మార్కులతో సత్తా చాటింది రీతు రమణి మంచి ర్యాంక్ సాధించడం పట్ల పలువురు ఆమెను అభినందించారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, కాలేజ్ అధ్యాపకుల సూచనలు సలహాలు ,కఠోర శ్రమతో ర్యాంక్ సాధించానని ఆమె విద్యార్థి తెలిపారు. తమ కూతురు మెడిసిన్ సీట్ సీట్ సాధించడం పట్ల పాఠశాలలో చదువుకున్న తోటి విద్యార్థులు ,ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# డిప్యూటీ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 15):రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా టిపిసిసి కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేలిమేటి అమరేందర్ రెడ్డి ప్రజా భవన్ లో మల్లు బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, అహ్మద్ బామ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాలలో తాత్కాలిక పోస్టుల భర్తీకి ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 15) : హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలోని బాలుర/ బాలికల పాఠశాలలు/ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు జోన్ - 6 జోనల్ అధికారిణి కె. నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 19న సరూర్ నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల నందు (మెట్రో పిల్లర్ నంబర్ 1570 నియర్ చైతన్యపురి మెట్రో స్టేషన్) రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు డెమోకు హాజరుకావాలని తెలిపారు. ఉదయం 8.00 గంటలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థుల ద్వారా ఉదయం 10.00 గంటల నుండి 5.00 గంటల వరకు సంబంధిత సబ్జెక్టులలో డెమో తరగతులు నిర్వహించనున్నారన్నారు. ఇంగ్లీష్, హిందీ, గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సాంఘిక శాస్త్రం, లైబ్రేరియన్, హెల్త్ సూపర్వైజర్, ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, మరియు కళాశాలకు సంబంధించి గణితం, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్ సబ్జెక్టులకు డెమో తరగతులు ఇవ్వాల్సి ఉంటుందనీ వారు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు సం బంధిత సర్టిఫికెట్స్ తో నిర్ణీత సమయానికి హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు విద్యా బోధన ఆంగ్లంలో చేయాల్సి ఉంటుందని నిర్మల పేర్కొన్నారు.

# సిద్ శ్రీరామ్ కు గద్దర్ ఫిల్మ్ అవార్డు

**- 'నిజమే నే చెబుతున్నా' పాటకు ఈ అవార్డు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అందజేసిన గద్దర్ ఫిల్మ్ అవార్డులలో సిద్ శ్రీరామ్ ఆలపించిన 'నిజమే నే చెబుతున్నా' పాటకు ఉత్తమ నేపథ్య గాయకుడు అవార్డు లభించింది. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా సిద్ శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు నన్ను తమలో ఒకరిగా భావించి చూపిస్తున్న ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడిగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తెలుగులో పాటలు పాడటం ఆరంభించి దశాబ్దం అయిందన్నారు. 'ఊరు పేరు భైరవకోన' చిత్రం 2024లో విడుదలైంది. అందులో ఈ పాట భారీ విజయం సాధించింది. అద్భుతమైన సాహిత్యం, హృదయాన్ని హత్తుకునే స్వరం ఈ పాటను అత్యుత్తమంగా నిలిపింది. దీనిని యూట్యూబ్‌లో 174 మిలియన్లకు పైగా చూశారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ విప్లవ కవి గద్దర్ పేరు మీద ఏర్పాటు చేశారు. ఈ అవార్డులను తెలుగు సినిమా పరిశ్రమలో విశేషంగా నిలిచిన సినిమాలు, నటీనటులు, ఇతర విభాగాలను గౌరవించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు తెలుగు సినీ పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. సిద్ శ్రీరామ్ ఈ సంవత్సరంలో తన కొత్త మ్యూజిక్ వెంచర్ ది హైబ్రిడిస్ట్ (వార్నర్ మ్యూజిక్ ఇండియాతో కలిసి) రెండు సింగిల్స్ విడుదల చేశారు. అందులో ఒకటి శివనార్ అనే భక్తి గీతం, రెండోది కన్నే / ఎన్ కథా అనే తెలుగు, తమిళంలో విడుదల చేశారు.

# ఉద్యోగులను సత్కరిస్తూ ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించిన బృహస్పతి టెక్నాలజీస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : సీసీటీవీ నిఘా మరియు ఐటీ సొల్యూషన్స్‌లో అగ్రగామి సంస్థ అయిన బృహస్పతి టెక్నాలజీస్, తమ కార్యాలయంలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఉద్యోగులైన తండ్రులు తమ కుటుంబాలకు, వృత్తి జీవితానికి అందించే ప్రేమ, నిబద్ధత, మరియు బలాన్ని గుర్తిస్తూ, అభినందిస్తూ ఈ హృదయపూర్వక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ, "ప్రతి కుటుంబంలోనూ తండ్రులు తరచుగా బలానికి మూలస్తంభంగా నిలుస్తారు. బృహస్పతి టెక్నాలజీస్‌లో, మేము మా ఉద్యోగులను కేవలం నిపుణులుగానే కాకుండా, కార్యాలయానికి మించి అర్థవంతమైన పాత్రలు పోషించే వ్యక్తులుగా కూడా గౌరవిస్తాము. తండ్రులుగా ఉన్న మా ఉద్యోగులతో ఈ వేడుక జరుపుకోవడం ద్వారా వారు పనిలో, ఇంట్లో చేసే ప్రతిదానికీ మా ప్రశంసలను తెలియజేస్తున్నాము" అని అన్నారు. హెచ్‌ఆర్ మేనేజర్ రేషల్ హెచ్. మెల్కర్ మాట్లాడుతూ, "కార్యాలయం భావోద్వేగాలతో, ఆత్మీయ అనుబంధాలతో నిండి ఉండటం చూడటం ఎంతో ఆనందంగా ఉంది. మా ఉద్యోగులు తండ్రులుగా తమ పాత్ర గురించి గర్వపడాలని మేము కోరుకున్నాము. ఉద్యోగ హోదాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించడం ఎంత ముఖ్యమో ఈ వేడుక మనందరికీ గుర్తు చేసింది" అని తెలిపారు. కేక్ కటింగ్ వేడుకతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా తండ్రులుగా ఉన్న ఉద్యోగులకు బహుమతులను అందజేశారు,

# విలువైన కథలు రాసిన 'కటుకోజ్వల'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కటుకోజ్వల ఆనందాచారి మంచి కవి. ఇటీవల కథలు రాస్తూ తన అభ్యుదయ భావాలను, సమాజాన్ని విలువలతో చూడటం నేర్పించే కథలను రాసారు. గస్సాల్ –శీర్షికన 14కథలతో కథాసంకలనం తీసుకువచ్చారు తాజాగా. ఈ కథలు వివిధ పత్రికల్లో ప్రచురింపబడటమేగాక పలు సంస్థలు నిర్వహించిన పోటీల్లో నిలిచి గెలిచిన కథలు కావడం విశేషం.గస్సాల్ , లచ్చిమి, చెత్తను పారేయాలి, రాణిజీవన గమనం, ఆకాశం మారలే దృశ్యమూ మారలే! తదితర కథలు రాసారు. మానీయకథలు ఇవన్నీ.గస్సాల్ కథలో ఓ యువతి ఓ అరుదైన వృత్తిని ఎలా ఆహ్వానించింది. ఆర్ద్రంగా చూపారు.పల్లె నుండి పట్నానికి చేరిన సంతానం ఎలా ఆధునికతను ఆవాహనం చేసుకున్న తీరును లచ్చిమి కథలో చెప్పారు. అలవాటైన పల్లె వాతావరణంను తల్లిదండ్రులు మరవలేని తనాన్ని చూపారు.కులమనేది చెత్త అని చెబుతూ చెత్తను పారేయాలి కథలో చెప్పారు.కరోనాతో ఇంట్లో జరిగే పరిణామాలను ,పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నారో రాణిజీవన గమనంలో తెలిపారు రచయిత.లాకప్‌డెత్ , దళిత మహిళ చావు పై 'ఆకాశం మారలే, దృశ్యమూ మారలే!'–కథలో చెప్పిన తీరు మన మనసును మూగను చేస్తుంది దుఃఖం వస్తుంది.నిరుద్యోగి వెతలను ,రాజకీయ నాయకుల ద్వంద్వ వైఖరులను ప్రతిస్పందన కథలో చెప్పారు కటుకోజ్వల.సామాజిక బాధ్యతతో, విలువలను, జీవితసారాన్ని, అభ్యుదయాన్ని జీవితంలో ఎలా అనుసరించవచ్చునో ఈ కథలు చెబుతున్నాయి. విలువైన కథలు రాసారు ఆనందాచారి. నిరంతరం సాహిత్య అధ్యయనం అలవాటుగా ఉన్న ఆనందాచారి మంచి కథలను సాహితీప్రపంచానికి అందించారు!


# సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్:సీనియర్ సిటిజన్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారం హెచ్ ఎంటీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కోదండ రామ్ హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ.. సీనియర్ సిటిజన్ లు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షు డు నరహింహ,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరుకు సన్నాహాలు

సత్తా చాటాలనే లక్ష్యంగా
అడుగులు వేస్తున్న పార్టీలు






**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 15):**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నెల చివరిలోపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని అధికార పార్టీ చెబుతుంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, భూ భారతి లాంటి పథకాలు ప్రవేశపెట్టింది. ఈ పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్ని కల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని అన్ని పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి.

**-రాజుకుంటున్న రాజకీయ సెగ**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించే అవకాశం ఉండటంతో అధికార పార్టీ సన్నాహాలు చేస్తుంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ ల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తు న్నారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలతో పాటు తాత్కాలికం గా చేపట్టే పనులపై ఆరా తీస్తున్నారు. ఈ మేరకు సంబంధి త అధికారులతో సమీక్షా సమావే శాలు నిర్వహించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు సూచిస్తు న్నారు. స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రతిపక్షాలు సైతం అధికార పార్టీ ఇచ్చిన హామీలపై ప్రత్యేక దృష్టి సారించి, విమర్శలతో హోరెత్తిస్తోంది. ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. అధికార, విపక్షాలు స్థానిక ఎన్నికల సమరానికి సై అంటుండటంతో గ్రామాలు, పట్టణాల్లో రాజకీయ సెగ రాజుకుంటుంది.

**-ఎన్నికలకు సిద్ధం**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం వేగం పెంచింది. తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసిన అధికారులు, మిగిలిన పనుల్లో వేగం పెంచారు. షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికలు నిర్వహిం చేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. కొడంగల్ నియోజకవర్గంలో 205 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ పోరులో అధికార, ప్రతిపక్ష పార్టీలు సత్తా చాటాలని సన్నధం అవు తున్నా యి. ప్రభుత్వం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల వివరాలు అందిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది.

**-సామాజిక న్యాయం పాటించాలని**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని, అధిష్టానం నియమించిన అభ్యర్థులను పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలిపించుకోవాలని కాంగ్రెస్ ఆ పార్టీ నేతలకు సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల అంశంలో సామాజిక న్యాయం పాటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజల్లో మంచి పేరు ఉన్న నేతలకే ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్లో అందుబాటులో ఉన్న వారికే ప్రాధాన్యం ఇవ్వాలని యోచిస్తోంది.

**-సత్తా చాటాలని**

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రతిపక్ష పార్టీలు సన్నద్ధ మవుతున్నాయి. అధికార పార్టీకి దీటుగా గ్రామాలు, పట్టణాల్లో పలు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టేందుకు సన్నద్ధ మవుతున్నాయి. బీఆర్ఎస్ రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, అమలు తీరుపై సమీక్షలు చేస్తోంది. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేయలేకపోయిన పనులను నిలదీస్తూ, పూర్వవైభవాన్ని చాటుకోవాలని ప్రయత్నాలు ముమ్మరంగా చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పుంజు కుంది. ఆ హవాను కొనసాగిస్తూ ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకునేందుకు సన్నద్ధమవుతోంది.

# ఇండియా క్రికెట్ టీం మాజీ కెప్టెన్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**అజరుద్దీన్‌ను సన్మానించిన నేతలు.**

**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 15)**
తాండూరు పట్టణానికి ఆదివారం నాడు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీం మాజీ కెప్టెన్ మరియు మాజీ ఎంపి ఐన అజరుద్దీన్ కు స్థానిక నేతలు స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు అజరుద్దీన్ రావడంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. తాండూరు పట్టణంలోని విలియమున్ పాఠశాల గ్రౌండ్ లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అజరుద్దీన్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు పలువురు నేతలు మాజీ కెప్టెన్‌ను కలిసి సన్మానం చేశారు. అజరుద్దీన్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు ముజీబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, బాల్‌రెడ్డి, ప్రభాకర్ గౌడ్,అబ్దుల్ రాహుఫ్, రాము, తదితరులు ఉన్నారు.



## ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న... ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 15):**
మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేటలోని హజరత్ సయ్యద్ జలాల్ ఉద్దీన్ ముల్తాని రెహ్ దర్గా ఉర్సు ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముస్లిం సహోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...
"అల్లా దయతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి, అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గోనె హరిమోహన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, నవీన్, చాంద్ పాషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణ పనుల్లో జాప్యం తగదు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 15):**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో పాఠశాల భవన నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాత పాఠశాల భవనం మరమ్మతులకు గురి కావడంతో నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ సంవత్సరం గడుస్తున్నా... బేస్ మెంట్ వరకు పనులు చేపట్టి వదిలేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బం దులు తప్పడం లేదన్నారు. కూల్చి వేసిన పాత పాఠశాలలోని చిన్న పాటి ఓ తరగతిలో పాఠశాల నిర్వహణ ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## మారేపల్లి కేజీబీవీ కళాశాలల్లో ప్రవేశాలు ప్రారంభం

- ప్రిన్సిఫాల్ రాజేశ్వరి




పెద్దేముల్ మండల మారేపల్లి కేజీబీవీ ప్రిన్సిఫాల్ రాజేశ్వరి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 15):**
పెద్దేముల్ మండల మారేపల్లి కస్తూరీభాగాంధీ గురుకుల (కేజీబీవీ) కళాశాలల్లో ఇంటర్ అడ్మీషన్‌లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిఫాల్ రాజేశ్వరి తెలిపారు. ప్రస్తుతం (సీఈసీ)లో మాత్రం సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు. ఇతర వాటిల్లో అన్ని పూర్తి అయ్యాయని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అడ్మీషన్‌ల కోరకు 10 వ తరగతి మెమే , ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఆయా పరిదిలోని కేజీబీవీ కళాశాలల్లో సంప్రదించాలని తెలియచేశారు. కాగ తల్లి తండ్రులు లేని పిల్లలు , నిరు పేద పిల్లలకు ప్రవేశంలో ప్రాదాన్యత ఉంటుందన్నారు. విశాల మైన తరగతి గదులు, అత్యుత్తమైన భోదన అందిస్తుండటం జరుగుతుందన్నారు.

# లింగాలకుంటలో గుప్తనిధి త్రవ్వకాలు కలకలం

● కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర ఆలయం వెనుక భాగంలో నుమానాస్పద ఘటన - భక్తుల్లో ఆందోళన



**కీసర,మేజర్ న్యూస్ (జూన్,15):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం వెనుక భాగంలో గల లింగాలకుంటలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం త్రవ్వకాలకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ పరిసరాల్లో త్రవ్వకాలు కనిపించడం, పూజలు చేసిన ఆనవాళ్లు, మట్టికుండ, ఎర్రటి గుడ్డ, పసుపు,నిమ్మకాయ, నీళ్ల బాటిల్ లాంటి వస్తువులు లభ్యం కావడం కలకలం రేపింది.పవిత్ర క్షేత్రంగా భావించే ఈ ప్రాంతంలో ఇలాంటి తతంగాలు జరగడం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోం ది. పురాణ గాథల ప్రకారం శ్రీరాముడు స్వయంగా పూజలందించిన ప్రాచీన స్థలమైన ఈ ఆలయానికి తిరునాళ్లలో వేలాది భక్తులు వచ్చి దర్శనము చేస్తారు. ఇలాంటి స్థలంలో అనుమానాస్పదం గా త్రవ్వకాలు జరగడం పలువు రి విమర్శలకు దారితీస్తోంది.ఇదివరకు కూడా ఈ ప్రాంతంలో గుప్తనిధుల కోసం త్రవ్వకాలు జరిపిన ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ, సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఇటువంటి ఘటనలు పునరావృతమవు



తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ ఘటనపై స్పందించిన కీసర పోలీస్ అధికారులు, "మాకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. అయితే సమాచారంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.



## కాలనీల మధ్య దహన సంస్కారాలు అడ్డుకొని
# తమకు న్యాయం చేయాలని ఎంపి ఈటెలకు వినతి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 15) :** పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్ ఖాన్ గూడ పరిధిలోని వసంత వ్యాలీ, గోకులం నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీల మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది నాయకులు అక్రమంగా స్మశాన వాటికగా మార్చి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని, దీనిపై మా కాలనీ వాసులకు న్యాయం చేసే విధంగా చూడాలని మల్కాజిగిరి ఎంపి ఈటెలను ఆదివారం కలసి విన్నవించుకు న్నారు. ఇస్మాయిల్ ఖాన్ గూడ సర్వే నంబర్ 71,75లలోని ప్రభుత్వ భూమి ఉందని ఇస్మాయిల్ ఖాన్ గూడకు సంబంధించి స్మశాన వాటికలు ఉన్నప్పటికి కాలనీల మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మందిన నాయకులు ఉద్దేశ పూర్వకంగా స్మశాన వాటికగా మార్చి



దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఇంత కాలం లేనిది ఇప్పుడు స్మశాన వాటిగా బోర్డు ఏర్పాటు చేశారని. కోర్టు ఆదేశాలు ఉన్న అవేమి పట్టించుకోకుండా సమీప కాలనీ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇట్టి భూమిని పార్కుగా అభివృద్ధి చేసే విధంగా మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయిందని వారు విన్నవించుకున్నారు. ఇప్పటికైన స్పందించి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పార్టీని బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలి

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్

**కందుకూరు, మేజ్‌న్యూస్ (జూన్15):** పార్టీని బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని కొత్తగూడలో గ్రామశాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నూతన యూత్ కమిటీ ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు యువత ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లె విధంగా కృషి చేయాలన్నారు. యూత్ ప్రెసిడెంట్ బురాన్, వైస్ ప్రెసిడెంట్ మోల్లేటి తిరుపతి రెడ్డి, కోరుకొండ రాజశేఖర్, ప్రధానకార్యదర్శి ఎండి ఇక్బాల్,ఏనుగు బాలకృష్ణ,లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సోషల్ మీడియా అధ్యక్షుడు జగదీష్, సౌడపు శేఖర్ గౌడ్, బొక్క



యూత కాంగ్రెస్ కమిటనీ ప్రకటిస్తున్న వెంకటేష్ గౌడ్,నాయకులు

దేవేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గాదె కుమార్, ఫయాజ్, శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి కృష్ణ, దామోదర్‌రెడ్డి, తల్లా మల్లేష్ తల్లోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## డిప్యూటీ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు: ఎమ్మెల్యే



ఉపముఖ్యమంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 15) :** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన కు ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకునేలా భగవంతుడు ఆయనకు ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి ఉన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాలగౌని



**ఘట్‌కేసర్‌రూరల్, మేజర్‌న్యూస్(జూన్15):**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగౌని వెంకటేష్ గౌడ్ ప్రజాభవన్‌లో కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.నేటి తరం రాజకీయ నాయకులకు భట్టి ఆదర్శమని, ఆయన ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పీసరి మహిపాల్ రెడ్డిని అభినందించిన... మంత్రి కోమటిరెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్, 15):**
తెలంగాణ పీసీసీ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన పీసరి మహిపాల్ రెడ్డి ఆదివారం రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ భావనకు అనుగుణంగా పార్టీ పటిష్టత కోసం కలిసికట్టుగా పనిచేయాలని మహిపాల్ రెడ్డిని ఉద్దేశించి మంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

